క్లుప్తంగా

ఇంటింటా ప్రచారం



ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు

రాయదుర్గం రూరల్: మండలంలోని బీఎస్ హళ్లి గ్రామంలో యువనాయకుడు మెట్టు విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. జెడ్పీటీసీ మల్లికార్జున, కోఆప్షన్ సభ్యుడు దిలావర్ బాషా, సహకార సంఘం అధ్యక్షులు భీమన్న, శివారెడ్డి, రాయంపల్లి రామంజినేయులు, శ్యాంసుందర్ రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ మురహరి, బేలోడు సర్పంచ్ కోట్ల ఉమేష్ , గంగల తిప్పేస్వామి, తలారి తిప్పేస్వామి(అయ్యప్ప), తిప్పారెడ్డి, బి.అశోక్, మారుతి, మారెన్న, లేపాక్షి, తిరుమలేష్ , ఉడేగోళం గోవిందప్ప, ఉలుగప్ప, కిష్టప్ప, మద్దానప్ప, జుంజురాంపల్లి జగదీష్, నగేష్ , రుద్రముని,మలకాపురం గోపాల్ , బేలోడు రామాంజనేయులు, బొమ్మక్కపల్లి చంద్ర, సోమశేఖర్ రెడ్డి, కాశీపురం తిమ్మప్ప, కొండాపురం రామన్న తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వడ్డీ మాఫీ

రాయదుర్గంటౌన్: ఆస్తి పన్ను వసూళ్లలో రాయదుర్గం మున్సిపాలిటీ మంచి పురోగతి సాధించింది. ఖాళీ స్థలాలు, ఇంటి పన్నులపై ప్రభుత్వం మార్చి 1 నుంచి మార్చి 31 వరకు వడ్డీ మాఫీ ప్రకటించడంతో యజమానులు సద్వినియోగం చేసుకున్నారు. ఆర్థిక సంవత్సరం మార్చి 31 నాటికి పురపాలక సంఘంలో రూ.3.52 కోట్ల ఆస్తి పన్ను వసూలు చేయాల్సి ఉండగా, రూ.2.54 కోట్లు వసూలు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ కిశోర్ తెలిపారు. 71.6 శాతం వసూళ్లలో జిల్లాలోనే రెండో స్థానంలో నిలిచినట్లు చెప్పారు. 72 శాతం వసూళ్లలో తాడిపత్రి రెండో స్థానంలో ఉన్నట్లు చెప్పారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత



మాట్లాడుతున్న సీడీపీఓ వనజా అక్కమ్మ

కుందుర్పి: బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని కంబదూరు ఐసీడీఎస్ సీడీపీఓ వనుజా అక్కమ్మ ఆర్డీటీ టీం లీడర్ ఆదినారాయణ సూచించారు. సోమవారం మండలంలోని బెస్తరపల్లి ఉన్నత పాఠశాలలో ఆర్డీటీ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అనే కార్యక్రమంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కుందుర్పి ఏటీఎల్ నారాయణస్వామి, హెచ్ఎం వేణుగోపాల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుశీల, ఉపాధ్యాయురాలు సుధారాణి, మహిళా పోలీస్ వినోదమ్మ పాల్గొన్నారు.

వీటికి ఎన్నికల కోడ్ వర్తించదా?



రాయదుర్గం టీడీపీ కార్యాలయం ముందు వెలసిన ఫ్లెక్సీ కటౌట్లు

రాయదుర్గం: నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికల నియామవళి అమలు ఉంది. కానీ పట్టణంలోని టీడీపీ కార్యాలయం వద్ద టీడీపీ అధినేత చంద్రబాబు, ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులుకు చెందిన ఫ్లెక్సీ ఇంకా దర్శనమిస్తున్నాయి. కార్యాలయం పైభాగంలో మరో బోర్డు చంద్రబాబు బొమ్మతో ఏర్పాటు చేశారు.టీడీపీ కార్యాలయం కణేకల్లు ప్రధాన రహదారికి ఆనుకొని ఉంది. నిత్యం ఈ దారిలో వాహన రాకపోకలు, జనం రద్దీ ఉంటుంది. అయినా ఫ్లెక్సీలు, కటౌట్లు తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకోలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు.

శివపార్వతులకు క్షీరాభిషేకం



శివపార్వతులకు క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

కూడేరు: ఓం ప్రణవ స్వరూపాయ..ఓం నమః శివాయ అంటూ కూడేరులో ప్రసిద్ధిగాంచిన శివపార్వతుల జోడులింగాల సంగమేశ్వర స్వామి పుణ్యక్షేత్రం శివనామ స్మరణతో మార్మోగింది. సోమవారం ఆలయ పురోహితులు శివశంకర్ శాస్త్రి, మహేష్, ప్రవీణ్ స్వాములు జోడు లింగాలకు క్షీరాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు పోనుగంటి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్రాభివృద్ధి



కుందుర్పిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీ తలారి రంగయ్య



టీడీపీ కార్యకర్తను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న అభ్యర్థి రంగయ్య

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, వైఎస్సార్‌సీపీ నేత ఉమామహేశ్వరనాయుడు

కుందుర్పి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందిందని, ప్రజలు మరిన్ని సంక్షేమ పథకాలు అందుకోవాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి, మరోసారి జగనన్నను సీఎం చేయాలని కళ్యాణదుర్గం అభ్యర్థి తలారి రంగయ్య ఓటర్లను కోరారు. సోమవారం ఆయన కుందుర్పిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్‌సీపీ నేత ఉమామహేశ్వర నాయుడు, తదితరులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, రాబోవు ఎన్నికల్లో కళ్యాణదుర్గం అభ్యర్థిగా తనను , అనంతపురం ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకరనారాయణను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. నియోజక వర్గానికి రూ.3.30 కోట్లు వివిధ అభివృద్ధి పనులకు నిధులు తీసుకొచ్చామన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. నియోజకవర్గానికి సాగునీరు, తాగునీరు అందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాలకు లింకురోడ్లు నిర్మిస్తామన్నారు.

కాంట్రాక్టర్లకు ఓట్లేస్తే నాసిరకం అభివృద్ధే..

కాంట్రాక్టర్లకు బడా వ్యాపారులకు ఓట్లేస్తే నియోజకవర్గంలో నాసిరకం అభివృద్ధి తప్ప..నాణ్యమైన అభివృద్ధి ఉండదని తలారి రంగయ్య అన్నారు. తాను పేద కుటుంబం నుంచి వచ్చానని, తన కుటుంబం కూడా ప్రజాసేవకే అంకితమన్నారు. ప్రజా సేవ చేయడానికి ఉన్నతోద్యోగానికి రాజీనామా చేసి, రాజకీయాల్లోకొచ్చానన్నారు. తనను గెలిపిస్తే కుందుర్పిలో ఇళ్లు లేని వారికి పక్కా ఇళ్లు ఇంటింటికీ తాగునీరు, బస్టాండ్ ప్రాంతంలో టాయిలెట్లు, కమ్యూనిటీ భవనాలు, సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. అంతకుముందు టీడీపీ నాయకుడు లక్ష్మణమూర్తి కుటుంబ సభ్యులు ఎంపీ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామి, ఎంపీపీ కమలమ్మ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, వైస్ ఎంపీపీలు భీమారెడ్డి, అజయ్‌బాబు, మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు వన్నూర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ ఈ.రాము, సీనియర్ నాయకులు గోళ్ల సూరి, సర్పంచులు అతావుల్లా, జగన్, మారుతేశ్వరి, విజయ్, హనుమంతరాయుడు, ప్రభాకర్, గంగాధర, ఎంపీటీసీలు గంగమ్మ, ఓనాత్, ఈరన్న మాజీ జెడ్పీటీసీ సభ్యుడు రాజగోపాల్, మర్చంట్ గోపాల్, లింగప్ప, తిప్పేస్వామి, బొమ్మలింగ, బాబు, నరేష్, ఆర్ఎంపీ వెంకటేష్, శ్రీనివాసులు, స్టుడియో కిష్ట, వార్డు మెంబర్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వలసలు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న, వైఎస్సార్‌సీపీ నేత ఉమా మహేశ్వర నాయుడు

కళ్యాణదుర్గం: వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ నుంచి వలసలు జోరందుకున్నాయి. సోమవారం కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని దొడగట్టకి చెందిన సుమారు 13 కుటుంబాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ నేత ఉమామహేశ్వర నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. దొడగట్టకు చెందిన నరసింహులు, కమ్మ అశోక్, కృష్ణమూర్తి, బసిరెడ్డి, నటరాజు, తిమ్మరాజు, కిష్టయ్య, ఎర్రిస్వామి, నాగరాజు, మరికొందరికి ఉమామహేశ్వరనాయుడు కండువాలు వేసి, పార్టీ లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దొడగట్ట నారాయణ, గోవిందప్ప, రామాంజి, గంగన్న, సూరి, తమ్మన్న, బసిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అల్లా దయ అందరిపై ఉండాలి



ఉపవాస దీక్షలు ఉన్న ముస్లింలకు ఖర్జూరం తినిపించి దీక్షలు విరమింపజేస్తున్న ఎమ్మెల్యే. ఎంపీ అభ్యర్థులు, యువనేత ప్రణయ్‌రెడ్డి

ఉరవకొండ: పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు చేపట్టే ముస్లింలకు ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని, అల్లా దయ అందరిపై ఉండాలని ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, యువజన విభాగం రాయలసీమ జోనల్ చైర్మన్ వై.ప్రణయ్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక హజరత్ బీబీ జైనబ్బీ దర్గా ఆవరణలో దర్గా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు విశ్వేశ్వరరెడ్డి, శంకరనారాయణ, ప్రణయ్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ముస్లిం మత పెద్దల మధ్య కూర్చొని ప్రత్యేక దువా అనంతరం ఖర్జూరాలు, ఫలాలు అందించి, ముస్లింలతో ఉపవాసాన్ని విరమింపజేశారు. విశ్వేశ్వరరెడ్డి, శంకరనారాయణ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు ఉండటం గొప్ప విషయమన్నారు. అనంతరం దర్గా కమిటీ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తయారు చేసిన ప్రత్యేక కానుకలను ముస్లింలకు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు అందించారు. ఇఫ్తార్ విందులో ఎంపీపీ నరసింహులు, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ జీఎంఎస్ మీరం బాషా, ఉరవకొండ పీఏసీఎస్ చైర్మన్ వడ్ల షెక్షావలి, పార్టీ పట్టణ కన్వీనర్ పామిడి జాకీర్, దర్గా కమిటీ అధ్యక్షులు హోతూరు బాషా, కార్యదర్శి జీఎంఎస్ షాకీర్, కోశాధికారి జెండా జిలాన్, అసోసియేట్ అధ్యక్షుడు వడ్లసలీం, కోఆప్షన్ సభ్యులు పామిడిసలీం, దర్గా కమిటీ సభ్యులు గంగవరం శర్మాస్, కణేకల్లు యూసుఫ్, శిలార్ యూసుఫ్, అన్వర్, ఆసీఫ్, వన్నూర్‌సాబ్, మోమిన్ జిలాన్, మైనుద్దీన్, అయ్యూర్‌దాదు, పామిడినూర్, తాజు, శర్మాస్ పాల్గొన్నారు.

వలంటీర్లపై చంద్రబాబు వైఖరి దుర్మార్గం



వృద్ధురాలికి కరపత్రం అందిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం: వలంటీర్లపై టీడీపీ అధినేత చంద్రబాబు వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గమని, అవ్వాతాతలు, వితంతువులు, దివ్యాంగుల ఉసూరు తగలక తప్పదని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 25వ వార్డులో స్థానిక కౌన్సిలర్ కే నసీమాబాను ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, పట్టణ కన్వీనర్ అరవ శివప్ప, నాయకులు గోల్డ్ ఇస్మాయీల్, పొరాళ్ల శివాతో కలసి ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటా కరపత్రం అందించి ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. స్థానిక సమస్యలు సీఎంగా వైఎస్ జగన్ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. పింఛన్ సొమ్ము అందకపోవడంపై మెట్టు వద్ద పేదలు గగ్గోలు పెట్టారు. ప్రతి ఒక్కరినీ ఆయన ఓదార్చారు. అనంతరం మెట్టు గోవిందరెడ్డి విలేకరులతో మాట్లాడారు. ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా సేవలందిస్తున్న వలంటీర్లపై చంద్రబాబు వైఖరి దుర్మార్గమన్నారు. పింఛన్ సొమ్ము సకాలంలో అందక, చాలా మంది కంటతడి పెట్టారని, వారిని చూస్తే బాధేస్తోందన్నారు. ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించి, వలంటీర్ల సేవలను అడ్డుకున్న ద్రోహి చంద్రబాబు అన్నారు. వలంటీర్లు లేని లోటు పేదలకు స్పష్టంగా అర్థమైందన్నారు. టీడీపీ అధికారంలోకొస్తే మళ్లీ పాత కష్టాలే తప్పవన్నారు. వలంటీర్లపై పెంచుకున్న పగ పేదలపై తీర్చుకున్నాడని ధ్వజమెత్తారు. రాయదుర్గం టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు దానికి ఒత్తాసు పలికేలా మాట్లాడడం సరికాదన్నారు.

ప్రతిగడప లోనూ సంక్షేమం..

ఐదేళ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధి చేశామని మెట్టు గోవిందరెడ్డి అన్నారు. వార్డు లోని ప్రతి ఒక్కరూ జగన్ సేవలపై అసంతృప్తి వ్యక్తం చేశారన్నారు. ఇదే తమ విజయానికి సోపానమవుతుందన్నారు. పట్టణాన్ని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. అంతర్గత రోడ్లు, తాగునీటి ఇబ్బందులు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగునకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీనివాసరెడ్డి, పైతోట సంజీవ, శారదమ్మ, పొరాళ్ల గోవిందరాజులు, షబ్బీర్, ఐనాపురం మంజునాథ, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, కడ్డీపుడి నజీర్, కురుబ సంఘం అధ్యక్షులు గురుమల రాజు, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ వరకూటి హంపారెడ్డి, గొని శ్రీరామిరెడ్డి, రఘురామ్, గోనబావి సర్మాస్ సాబ్, గోనబావి నిజాముద్దీన్, బషీర్‌లు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి



తహసీల్దార్ ఈశ్వరయ్య

బ్రహ్మసముద్రం: ఈ ఏడాది వేసవిలో ఎండలు ఎక్కువగా ఉన్నాయని, ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్ టీ. ఈశ్వరయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో వేసవి లో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గ్రామాల్లో ప్రజలకు సిబ్బంది వివరించాలన్నారు. గ్రామాల్లో ప్రజలు ఉదయం 11 గంటల్లోపు కూలి పనులు, వ్యవసాయ పనులు ముగించుకోవాలన్నారు. ఎండ నుండి రక్షణ పొందాలని, శీతల పానీయా లు తీసుకోవాలన్నారు. ఎండ తీవ్రతకు తల నొప్పి , నీరసం , జ్వరం వంటి లక్షణాలు ఉంటే వెంటనే సమీపంలోని వైద్యులను సంప్రదించాలని సూచించారు.

ఎండ వేడిమికి జాగ్రత్తలు తీసుకోవాలి



ఉద్దేహాళ్‌లో వడదెబ్బపై ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

బొమ్మనహాళ్: వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పీహెచ్‌సీ వైద్యాధికారులు శ్రీలక్ష్మీ, మల్లీశ్వరి హెచ్చరించారు. సోమవారం మండలంలోని ఉద్దేహాళ్‌లో వడదెబ్బ, సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎండవేడిమితో శరీరంలో ఉష్ణోగ్రతలు పెరిగి, మెదుడుపై ప్రభావం పడుతుందని, తద్వారా వడదెబ్బ తగలొచ్చన్నారు. వృద్ధులు, బాలింతలు, గర్భిణులు, చిన్నారులు దీర్ఘ కాలిక జబ్బులు ఉన్నవారు వడదెబ్బకు ఎక్కువగా గురవుతారన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు గోవర్ధన, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



మాట్లాడుతున్న తహసీల్దార్ రామాంజనమ్మ

బొమ్మనహాళ్: ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ఎన్నికల నిబంధనాలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని బొమ్మనహాళ్ తహసీల్దార్ రామాంజనమ్మ హెచ్చరించారు. సోమవారం స్థానిక వైకేపీ కార్యాలయంలో చౌక డిపో డీలర్లు, ఎండీయూ వర్కర్లతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సుజాత, ఆర్ఐ బాలకృష్ణ పాల్గొన్నారు.

మంగపత్తా జూదరుల అరెస్ట్



పట్టుబడిన వారిని చూపుతున్న పోలీసులు

కళ్యాణదుర్గం: మండలంలోని కుర్లపల్లి గ్రామ సమీపంలో మంగపత్తా ఆడుతూ ఐదుగురిని పోలీసులు సోమవారం పట్టుకున్నారు. కళ్యాణదుర్గం రూరల్ సీఐ చంద్రశేఖర్ తెలిపిన మేరకు.. కుర్లపల్లి సమీపంలో మంగపత్తా ఆడుతుండగా పట్టుకున్నట్లు తెలిపారు. వారిలో ఐదుగురిని అదుపులోకి తీసుకొని, వారి నుంచి రూ.3,600 నగదు, 52 పేక ముక్కలు, 8 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

సచివాలయాల్లోనే పింఛన్ల పంపిణీ



పింఛన్ల పంపిణీపై సిబ్బందికి సూచనలిస్తున్న ఎంపీడీఓ అల్లా బకాష్

రాయదుర్గం రూరల్: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల నుంచి జూన్ వరకు ఆయా సచివాలయాల్లోనే సామాజిక పింఛన్లు పంపిణీ చేయాలని ఎంపీడీఓ అల్లా బకాష్ సూచించారు.సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో పంచాయితీ కార్యదర్శులు , సచివాలయాల సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. పింఛన్ల పంపిణీ విధివిధానాలపై ఆయన సూచనలు ఇచ్చారు. మండలంలోని 19 గ్రామ పంచాయతీల పరిధిలోని 14 సచివాలయాల్లో మొత్తం 5,400 పింఛన్లు ఉన్నాయన్నారు. పింఛన్ దారులకు ప్రతినెలా రూ.1.61 కోట్లు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. సచివాలయ సిబ్బంది ఏప్రిల్ 3 నుంచి ఆయా గ్రామ సచివాలయాల్లో పింఛన్లు పంపిణీ చేయాలన్నారు. 85 ఏళ్ల పైబడిన వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు, నడవలేని వారికి ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు ఇవ్వాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ రంగనాయకులు పాల్గొన్నారు.

5,734 మందికి రూ.1.70 కోట్లు మంజూరు

కూడేరు: మండల వ్యాప్తంగా ఈ నెల 5,734 మంది పింఛన్ లబ్ధిదారులకు రూ.1.70 కోట్లు మంజూరైనట్లు ఎంపీడీఓ ముస్తఫా కమల్ బాషా సోమవారం తెలిపారు. ఈ నెల 3 నుంచి సచివాలయాల వద్దే లబ్ధిదారులకు పింఛన్ నగదును సచివాల సిబ్బంది అందజేయనున్నట్లు తెలిపారు.

6న బహిరంగ వేలం

కూడేరు: శివపార్వతుల జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయం వద్ద పూజా సామగ్రి విక్రయ దుకాణం, సప్లయర్స్ సామాన్లు అద్దెకు ఇచ్చేందుకు ఈ నెల 6న ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం ఉంటుందని ఈఓ రమేష్ బాబు సోమవారం తెలిపారు. అనివార్య కారణాలతో గత నెల 23న నిర్వహించాల్సిన బహిరంగ వేలం వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. పూజా సామగ్రి వేలంలో పాల్గొనదలచిన వారు రూ.50 వేలు, సప్లయర్స్ దుకాణం వేలంలో పాల్గొనేవారు రూ.50 వేలు డిపాజిట్ చెల్లించాలన్నారు.

అనంత క్రీడాకారుల సత్తా

అనంతపురం: మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో జరిగిన జాతీయ సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో అనంత క్రీడాకారులు సత్తా చాటారు. మధ్యప్రదేశ్‌పై ఆంధ్రప్రదేశ్ విజయం సాధించింది. జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం దక్కించుకుంది. ఆంధ్రప్రదేశ్ జట్టులో సింహభాగం అనంతపురం జిల్లాకు చెందిన క్రీడాకారులు ఉన్నారు.

ఈయనకు ఎన్నికల కోడ్ వర్తించదా?



చీకలగురికిలో టీడీపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీపీఎం నాగేశ్వరరావు

విడపనకల్లు: మండలంలోని చీకలగురికిలో ఇటీవల టీడీపీ ఎమెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ తనయుడు విక్రమ్‌సింహ ఆధ్వర్యంలో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో బ్రాంచి పోస్టు మ్యాన్ (బీపీఎం) కొత్తపల్లి నాగేశ్వరావు పాల్గొన్నారు. స్థానికంగా బీపీఎంగా పని చేస్తూ ఎన్నికల నియమావళికి విరుద్ధంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి ఓటేయాలని గ్రామంలో ప్రతి ఇంటికెళ్లి ప్రచారం చేశాడు. ఎన్నికల నిబంధనలు ఖాతరు చేయని బీపీఎం నాగేశ్వరావుపై చర్యలు తీసుకోవాలని స్థానికులు ఎన్నికల అధికారులను కోరుతున్నారు.

యథేచ్ఛగా ఎన్నికల కోడ్ ఉల్లంఘన

కంబదూరు: టీడీపీ నాయకులు ఎన్నికల కోడ్‌ను యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారు. ఎలాగైనా ప్రజలను ప్రలోభ పెట్టి ఓట్లు దండుకోవాలనే ఉద్దేశంతో రకరకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే మండలంలోని కుర్లపల్లి బీసీ కాలనీలో విద్యుత్ సమస్య పరిష్కరించేందుకు టీడీపీ నాయకులు ప్రైవేట్‌గా నాలుగు విద్యుత్‌స్తంభాలు కొనుగోలు చేసి, ఏర్పాటు చేయిస్తున్నారు. బీసీ కాలనీలో విద్యుత్ సమస్య ఉన్నట్లు గ్రామస్తులు ఎన్నికల కోడ్ వచ్చే ముందు వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్య పరిష్కరించేలోపు ఎన్నికల కోడ్ వచ్చింది. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా కాలనీలో విద్యుత్ సమస్య పరిష్కరించకూడదని ప్రజాప్రతినిధులు మిన్నకుండిపోయారు. టీడీపీ నాయకులు ఇదే అదునుగా భావించారో ఏమో.. ప్రజలను ప్రలోభ పెట్టేందుకు సొంత డబ్బులు వెచ్చించి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నారు. స్థానిక టీడీపీ నాయకుడు రమేష్ స్వయంగా విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి, ఎల్‌సీ తీసుకొని విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తుండగా, వైఎస్సార్‌సీపీ నాయకులు ఈ విషయంపై ప్రశ్నించారు. ఇదే విషయంపై ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్తామని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు.

11 మంది వలంటీర్ల రాజీనామా



ఎంపీడీఓకు రాజీనామా పత్రాలు అందిస్తున్న వెలిగొండ వలంటీర్లు వలంటీర్లు

ఉరవకొండ: మండలంలోని వెలిగొండకు చెందిన 11 మంది వలంటీర్లు రాజీనామా పత్రాలను ఎంపీడీఓ అమృతరాజ్‌కు సోమవారం అందించారు.రాజీనామా చేసిన అనంతరం వలంటీర్లు కేవీ రాజేష్, దేశాయి నాగరాజు, కె.సిద్దప్ప, వన్నూర్‌స్వామి, పి.రాజు, ఎం.భాగ్యలక్ష్మి, సంధ్య, సురేష్, పీవై వరుణ్, డి.సిద్దప్ప, చందు మాట్లాడారు. వలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సేవలందిస్తున్నారన్నారు. అలాంటి వలంటీర్లపై చంద్రబాబు కక్షసాధింపునకు దిగారన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో పాల్గొని సీఎం వైఎస్ జగన్, ఎమ్మెల్యేగా విశ్వేశ్వరరెడ్డి విజయం కోసం కృషి చేస్తామన్నారు.

రాయదుర్గంలో నలుగురు...

రాయదుర్గం రూరల్: మండలంలోని బీఎస్ హళ్లి సచివాలయ పరిధిలో నలుగురు వలంటీర్లు సోమవారం రాజీనామా చేసినట్లు పంచాయతీ కార్యదర్శి రొక్కం శోభ తెలిపారు. బీఎస్ హళ్లికి చెందిన వలంటీర్లు కావలి లేపాక్షి, నాయకుల మారుతి, బి.అశోక్ , హరిజన మారెన్న రాజీనామా లేఖలను ఎంపీడీఓ అల్లా బకాష్‌కు అందించారు.

జగనన్నను మరోసారి సీఎం చేసుకుందాం



పోలేపల్లిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు

బ్రహ్మసముద్రం: జగనన్నను మరోసారి సీఎం చేసుకుందాం అని వాల్మీకి సంఘం నాయకులు అన్నారు. సోమవారం మండలంలోని పోలేపల్లిలో ఇంటింటా ప్రచారం చేశారు. వారు మట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు కులమత , పార్టీలకతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మంచి చేసిన జగనన్నను మరోసారి సీఎం చేసుకుందామని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రచారం చేశారు. మండల వాల్మీకి సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డిపల్లి గోవింద్, ఉపాధ్యక్షుడు పోలేపల్లి జయరాం , వైస్ ఎంపీపీ బాధ పల్లప్ప , ఎంపీటీసీ నరసింహులు , మండల యూత్ కన్వీనర్ కొండాపురం రాము , ఓబులేసు, గోవిందు, మంజు, భద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ ‘సమాచార స్రవంతి’ విడుదల



సమాచార స్రవంతిని విడుదల చేస్తున్న ఎస్టీయూ నాయకులు

అనంతపురం ఎడ్యుకేషన్: స్థానిక కేఎస్ఆర్ బాలికల పాఠశాలలోని పదో తరగతి మూల్యాంకన కేంద్రంలో సోమవారం రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) సమాచార స్రవంతి ప్రతిని విడుదల చేశారు. అనంతరం మూల్యాంకనంలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు ప్రతులను పంపిణీ చేశారు. మూల్యాంకన సమాచారంతో పాటు విద్యారంగానికి సంబంధించి ముఖ్యమైన జీఓల వివరాలు ఇందులో పొందుపరిచారని ఎస్టీయూ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, రామాంజనేయులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సూర్యుడు, రాష్ట్ర కౌన్సిలర్లు కృష్ణమోహన్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, మహమ్మద్ రఫీ. నాయకులు డేనియల్, సురేష్, మల్లికార్జున, ఇమామ్ సాహెబ్, మహేష్, నాగేంద్ర ప్రశాంతి, ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.